# దారి ఐటూరి




జనం జనం

ఎటు చూసినా జనం ఒకటే జనం

పట్నణ శివార్లన్నీ కొత్త క్రొత్త ఇళ్లతో నిండిపోతున్నాయి

డబ్బున్నవాళ్ళు వందలకి వందలు అద్దెలు పోసి పట్నణంలో ఉంటున్నారు సగటు జీతగాళ్లంధరూ ఊరికి దూరంగా వెలసిన ఇళ్లల్లోకి మారిపోతున్నారు అక్కడ కూడా అద్దెలు పెరిగి పోయాయి

మధ్య తరగతి వాడుగా కూడా చెప్పుకోడానికి వీలులేని సంగమయ్య ఊరికి దూరంగా ఇళ్ల స్థలం కొనుక్కొని చిన్న పాక వేసుకున్నాడు దానికి దారీ డొంకా ఏమీలేదు ఎప్పుడో పట్నణం అంత దాకా అభివృద్ధి చెందినప్పుడు నాయకులు దయ దలచి రోడ్లు వేస్తారని సంగమయ్యలాంటి జీవులు అనుకొన్నారు చివరికెలాగయితేనేం రోడ్లు వచ్చాయి ప్లానులు గీసారు రోడ్లు వేసారు

పాపం సంగమయ్య ఇంటికి మాత్రం ఎటు చూసినా రోడ్డు లేకుండా పోయింది మూడువేపులా ఇళ్ళు ఒక వేపు మాత్రం ఖాళీ స్థలం ఉంది

ఆ ఖాళీ స్థలం హిరణ్యాక్ష నాయుడిది. ఆ స్థలం లోంచే ఇంత కాలమూ సంగమయ్య కుటుంబం నడిచింది ఆ విషయాన్నే హిరణ్యాక్ష నాయుడితో చెప్పి తనకు దా రి ఇప్పించమని మొర పెట్టుకున్నాడు సంగమయ్య

హిరణ్యాక్షనాయుడు ససేమిరా అన్నాడు. ఆ విధంగా బిగించేస్తే సంగమయ్య కూడా స్థలాన్ని అమ్మేస్తాడని అనుకున్నాడు అది కూడా తన స్థలంతో కలుపుకోవచ్చని అతని ఉద్దేశం



సంగమయ్య ఎంత బ్రతిమాలినా లాభం లేకపోయింది పై పెచ్చు చుట్టూ ప్రహరి కట్టించెయ్యడం మొదలు పెట్టాడు హిరణ్యాక్షుడు

సంగమయ్య దంపతుల దుఃఖానికి అంతం లేకుండా పోయింది ఏమి చెయ్యాలో పాలుపోక అలాగే దిగాలుపడి కూర్చుండిపోయారు తెలిసిన ఒకరిద్దరు పుణ్యాత్ములు హిరణ్యాక్ష నాయుడికి చెప్పి చూసారు

దానితో అతని అహంకారం మరింత పెరిగి పోయింది. మొత్తం పేట పేటంతా కొనేసెయ్యాలనే దురాశ హిరణ్యాక్షనాయుడిలో బుసలు కొట్టింది

సరిగ్గా సంగమయ్య వాకిలి ముందు గోడ కట్టబోతూ పనివాళ్ళు దిగాలుగా పడుకొని ఉన్న సంగమయ్యను అనుకోకుండా చూసారు చేతిలో ఉన్న ఇటికిరాయి జారి పడిపోయింది 'దారి మూసేస్తే ఎలా నడుస్తారు వాళ్ళు అనే భావం హృదయంలో మెదిలి తాపీ పట్టుకునే ఓపిక కూడా నశించింది పని వాళ్ళలో .

మేస్త్రీ కూర్చుండిపోయాడు

సరిగ్గా అప్పుడే పని ఎంత వరకూ వచ్చిందో చూద్దామని హిరణ్యాక్ష నాయుడు స్కూటర్ మీద రయ్యిమని వచ్చాడు పనంతా అయిపోయింది దాదాపు. కానీ సంగమయ్య గుమ్మానికి ఎదురుగా మాత్రం గోడ లేవలేదు

వళ్ళు మండిపోయింది హిరణ్యాక్షుడికి.

"ఏంట్రా కూర్చున్నారు పని పూర్తి చెయ్యండి . అని గద్దించాడు

"వద్దు బాబూ ఆ ముసిలోళ్ళకి దారి విడిచిపెట్టండి బాబూ .

ఈ దారి కూడా లేకపోతే ఎట్టా సామీ మేం ఈ పాపం పని చెయ్యలేం అని మేస్త్రీ దీనంగా అన్నాడు

"ఏంటీ నాకే నీతులు చెబుతున్నావా? ఒక్కొక్కళ్ళ్ని తప్పిపాతేస్తా. నా సంగతి తెలీదులా ఉంది. కానీండి లేచి మర్యాదగా పని పూర్తి చెయ్యండి ఏమనుకుంటున్నారో అంటూ హుంకరించి స్కూటర్ బర్రర్ మనిపించుకుంటూ వెళ్ళిపోయాడు.

మనిషి మంచి దూకుడు మీద ఉన్నాడేమో వెనకా ముందూ చూడకుండా స్కూటర్ నడిపిస్తూ పోతున్నాడు ఎదురుగా ఒక లారీ నత్త నడక నడుస్తూ ముందుకు పోతోంది.

తొందరగా పోవాలనుకుంటున్న హిరణ్యాక్ష నాయుడికి లారీ డ్రయివర్ మీద చర్రున కోపం దూసుకు వచ్చింది. అంతే

ఒళ్ళు తెలీకుండా నాలుగో గేర్ వేసి ఎక్సిలేటర్ బలంగా నొక్కి లారీ ప్రక్కగా స్కూటర్ని దూకించాడు సరిగ్గా అప్పుడే ఎదురుగా సిటీబస్ వచ్చేసింది. ఎడమ ప్రక్క లారీ స్పీడందుకుంది. కుడివైపున సిటీబస్ రాకెట్‌లా దూసుకొచ్చేస్తోంది ఎదురుగా నాలుగో గేర్‌లో హిరణ్యాక్షనాయుడు

ఒక్క లిప్తకాలం హిరణ్యాక్ష నాయుడికి ప్రమాదం ముంచుకొస్తోందని తెలిసింది. తప్పుకోడానికి ఎటూ దారిలేదని కూడా తెలిసింది అయినా మానవ ప్రయత్నం చేద్దామని స్కూటర్ని సిటీబస్‌కి అడ్డంగా తిప్పాడు అదే స్పీడులో

మూడు పల్టీలుకొట్టి స్కూటర్ అవతల పడిపోయింది కానీ అప్పటికే హిరణ్యాక్ష నాయుడు బొప్పాయికాయ దొర్లినట్టుగా దొర్లి సిటీ బస్ చక్రాల క్రింద పడిపోయాడు ఇరవయి గజాల దూరం నించీ సిటీ బస్‌ని ఆపాలని డ్రయివర్ విశ్వ ప్రయత్నంతో బలాన్నంతా కూడగట్టుకుని బ్రేకులు వేసాడు. కానీ ఇరవయి గజాలు రోడ్డుని ఒరుసుకుంటూ చక్రాలు జరిగి హిరణ్యాక్షుడి మీద ఎక్కి ఆగిపోయింది సిటీ బస్సు.

కబురు అందుకున్న పోలీసులు లాఠీలు కట్టుకుని దిగారు తాపీటూర్ అని ఏమీ సంబంధంలేని వాళ్ళ మీద ఎగిరి పడ్డారు

గోడ పూర్తి చేద్దామా వద్దా అనే సందిగ్ధంలో పడ్డ తాపీమేస్త్రీకి ప్రమాదం కబురు తెలిసింది పరుగు పరుగున వెళ్ళారు రోడ్డు మీదికి. అప్పటికే ఎవర్ని పంపాల్సిన చోటికి వాళ్ళని పంపేరు పోలీసు వాళ్ళు. పని వాళ్ళు కూడా అటు నుంచి అటే ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు విషాదంతో

ఆ నాటినించీ ఈనాటి వరకూ సంగమయ్య వాకిలి ముందు గోడ ఎవరూ కట్టలేదు. ఆయన దారికి ఎవరూ అడ్డుపెట్టనూలేదు. □